www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 156 | బుధవారం | 02, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస

మిగతా 2లో..

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

- దేశాన్ని అగాధంలోకి నెడుతున్న విధానాలు
- కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం,

మిగతా 2లో..

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆభూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



హైదరాబాద్, ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం

మిగతా 2లో..

# హెచ్‌సీయూ భూములను గుంజుకోలేదు..!

### మేం పట్టించుకోకపోతే.. ఆ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళేది..

### హైదరాబాద్ అభివృద్ధి జరగాలి.. సంపద సృష్టించాలి.. ఉపాధి పెరగాలి

### 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయం... రాష్ట్ర ప్రజల విజయం

- హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి
- మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు





హైదరాబాద్,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన

మిగతా 2లో..

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్య మంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు

మిగతా 2లో..

## నేడు వక్ఫ్‌బిల్లుపై సమగ్ర చర్చ

- నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు
- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్
- బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- బిఎసి సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం
- ఎంపిలకు విప్ జారీ చేసిన బిజెపి



న్యూఢిల్లీ,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును

మిగతా 2లో..

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

- భారీగా చెలరేగిన మంటలు.. అలముకున్న పొగ
- 17మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

అహ్మదాబాద్,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు- చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. మంగళవారం ఉదయం 9.30లకు ఈ ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా.. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ..

మిగతా 2లో..





## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

- ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్

మిగతా 2లో..



## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసీఆర్ చర్చ

గజ్వేల్,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి

మిగతా 2లో..

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ



- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతో పాటు-, పేదలకు నాణ్యమైన ఆహారం

మిగతా 2లో..

## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని

మిగతా 2లో..



## హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి.. బుల్డోజర్లు

- పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు
- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, మార్చి31(వార్త వేదిక సూర్య): అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు,

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్మూకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## కేంద్రీకరణ దిశగా ప్రభుత్వం తీరు

(మొదటి పేజీ తరువాయి)

విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

## గుజరాత్ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రోజు ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా.. ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు- సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

(మొదటి పేజీ తరువాయి)

హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి.. బుల్డోజర్లు

(మొదటి పేజీ తరువాయి)

బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్ల అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది.

ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## నేడు వక్ఫ్‌బిల్లుపై సమగ్ర చర్చ

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం.

ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

## హెచ్‌సీయూ భూములను గుంజుకోలేదు..!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్‌సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు.

2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు.

కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.

వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్‌తో తాము సంప్రదింపులు జరిపామన్నారు.

కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం.

చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని

పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

## కాంగెస్ర్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్


(మొదటి పేజీ తరువాయి)

విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసుల మోహరింపు

### పలు పార్టీల పిలుపు నేపథ్యంలో అధికారుల చర్యలు

హైదరాబాద్, ఏప్రిల్1(వార్త వేదిక సూర్య): హెచ్‌సీయూకు వెళ్తామని ప్రజాప్రతినిధులు ప్రకటించిన సందర్భంగా హైదర్‌గూడ క్వాటర్స్ వద్ద పోలీసులు మోహరించారు. మంగళవారం వర్సిటీకి వెళ్లాలని బీజేపీ ఎమ్మెల్యేలు, నేతల బృందం నిర్ణయించింది. హెచ్‌సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. పలువురు బీజేపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే హెచ్‌సీయూ మెయిన్ గేట్ దగ్గర ధర్నాకు సీపీఎం పిలుపునిచ్చింది. 400 ఎకరాల భూమి విషయంలో వివాదం కొనసాగుతోంది. మరోవైపు హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్ద కూడా బలగాలను మోహరించారు. అలాగే హెచ్‌సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. తరగతుల బహిష్కరణకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. హెచ్‌సీయూ భూముల అమ్మకానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయూ వద్ద ఆందోళనకు పిలుపునివ్వగా.. సీపీఐ పార్టీ మాత్రం దీనికి దూరంగా ఉంది. సీపీఐ అనుబంధ విద్యార్థి సంఘాలు అన్నీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అలాగే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని బీఆర్ఎస్ పార్టీ కూడా ఖండించింది. కాంగ్రెస్ సర్కార్ ఆచీతూచి వ్యవహరిం చాలని, ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా రాబోయే తరాలకు ఏం మిగలదని.. దీనిపై సీఎం రేవంత్ పునరాలోచన చేయాలని, వెనక్కి తగ్గాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక బీజేపీ ఆధ్వర్యంలో హైదర్‌గూడ క్వార్టర్స్ నుంచి హెచ్‌సీయూ వద్దకు వెళ్లి నిరసన చేయాలని నిర్ణయించింది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఒక బృందంలా ఏర్పడి హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి హెచ్‌సీయూ భూముల వద్దకు చేరుకుని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఒత్తిడి తేవాలని నిర్ణయించింది. అయితే ఎమ్మెల్యేలు వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు పెద్దఎత్తున హైదర్‌గూడ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు మోహరించారు. ఇప్పటికే ఆ భూములు ప్రభుత్వానివే అంటూ టీజీఐఐసీ ఆధారాలను బయటపెట్టింది. దీనికి సంబంధించి రెండు ప్రకటనలను విడుదల చేసింది. ప్రస్తుతం వివాదం నెలకొన్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్‌సీయూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి సర్కార్.. 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్ సంతకం చేశారని తెలిపింది. సంబంధిత కాపీలను సీఎంవో విడుదల చేసింది. అయితే కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అంటూ టీజీఐఐసీ చేసిన ప్రకటనను హెచ్‌సీయూ రిజిస్ట్రార్ ఖండించారు.



## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
ఎల్ బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్.సీ.ఐ.కాలనీ ఫేస్-2 యూ.జీ.డీ.పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సీ.ఐ.కాలనీ ఫేస్.2 నూతనంగా నిర్మించే యూ.జీ.డీ.పనులకు శంకుస్థాపన చేసిన



ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 450 ఏం.ఏం.డయా పైప్ లైన్ వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, మధుగౌడ్, జైపాల్ రెడ్డి, నవీద్, ముకుంద్ రాజ్, నర్సింహారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో బీసీల పోరు గర్జన

### సభాస్థలిని పర్యవేక్షిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):** బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని యధావిధిగా పార్లమెంట్లో చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రేపు జరిగే బీసీల పోరు గర్జన



సభాస్థలి వేదికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బీసీల యొక్క న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలులో ఢిల్లీకి చేరుకోవడం జరిగిందని ఈ యొక్క పార్లమెంటు సమావేశాల్లోనే వాటికి చట్టం చేయాలని అలా చేయని పక్షంలో బిజెపి పార్టీని బీసీల ద్రోహుల పార్టీగా పరిగణిస్తామని పేర్కొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ గోగుల సరిత వెంకటేష్

**సికింద్రాబాద్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పండుగా సందర్భంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంగళవారం దమ్మాయిగూడ లోని స్థానిక టిపిసిసి జనరల్ సెక్రటరీ కౌన్సిలర్ గోగుల సరిత వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తోనే సంక్షేమ పథకాలు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు 14 వరకు పొడిగింపు

### అర్హులైన యువకులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులను ఆదేశించిన భట్టి విక్రమార్క

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పొడిగించబడింది, మరియు ఈ పథకానికి అర్హులైన యువకులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులు ను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు మరియు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కూడా పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి విక్రమార్క గౌరవం జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. అర్హులైన యువత ఏప్రిల్ 14,



నాటికి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకంలోరూ. 50,000 వరకు రుణానికి 100% మాఫీ. రూ. 1 లక్ష వరకు రుణానికి 90% మాఫీ. రూ. 1 లక్ష నుండి రూ. 2 లక్షల వరకు రుణానికి 80% రాయితీ. రూ. 2 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు రుణానికి 70% రాయితీ రాయితీ అనంతర మిగిలిన మొత్తం బ్యాంకు లోన్ల ద్వారా అందించబడుతుంది. ఈ పథకం ఒక్కో కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన వ్యక్తులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలతో మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. అలాగే, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసిన తరువాత, కలెక్టరేట్ కార్యాలయాల్లో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయబడ్డాయి. అక్కడ ఉన్న సిబ్బంది ఫిజికల్‌గా దరఖాస్తులను తీసుకుని వాటి సరిగా ఉన్నతని తనిఖీ చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పథకం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజ శేఖర్ రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ హాజరయ్యారు.
ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ..

"ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు గౌరవ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉగాది పండుగ రోజున నల్గొండ జిల్లాలో శ్రీకారం చుట్టారు.
పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం, గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీకి రూ. 10,665 కోట్ల వ్యయం అయినా, అది పేదలకు కాకుండా కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలు, హోటళ్లు, తోపుడు బండ్లకు మళ్లీ అవినీతికి దారితీసింది. ఈ దోపిడీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, నిజంగా పేదల ఆకలిని తీరించే లక్ష్యంతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది. గత పాలకులు

"నా మనవడు ఏ బియ్యం తింటే అదే అందజేస్తాం" అని ప్రచారం చేసినా, ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. అయితే, ప్రజా



ప్రభుత్వంగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి నేతృత్వంలో, ప్రభుత్వంపై రూ. 10,000 కోట్ల అదనపు భారం వచ్చినా పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం.
ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందజేస్తున్నారు. ఇది ఒక శాశ్వత పథకంగా నిలిచిపోతుందని, భవిష్యత్తులో ఏ ప్రభుత్వమైనా దీన్ని రద్దు చేయలేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ దేశంలోనే అత్యధికంగా వడ్లు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలిచింది. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఇంకా, సన్న వడ్లను పండిస్తే క్వింటాళ్‌కు రూ. 500 బోనస్ అందజేస్తామని



ప్రకటించారు. రైతులను ప్రోత్సహించడంతో పాటు పేదల సంక్షేమానికి కట్టుబడి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.
ఈ కార్యక్రమంలో AMC డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజులా రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పెంటా రెడ్డి, షరీఫ్, శ్రీధర్ గౌడ్, జేబీ గౌడ్, జైపాల్ రెడ్డి, రాజేశ్వరి, శ్రీధర్ గౌడ్, కుమార్, వెంకటేష్, సలీం, తోకటి కిరణ్, కోరుకొండ శివ, యాదమ్మ, సరిత, అలివేలు, మాధవి, రఘు, భాను, రవి, వినోద్ రావు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ 400 ఎకరాల భూమీ అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలి

### - కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు కాపాడాలని ఉస్మానియా యూనివర్సిటీ లోని అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం కోసం సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదారాబాద్ విశ్వవిద్యాలయంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రచారం చేశారు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నేతలు సంపద సృష్టించి పాలన సాగిస్తాం అని చెప్పి అధికారం వచ్చాక ప్రభుత్వ భూములను అమ్మితే తప్ప ప్రభుత్వాన్ని నడుపాలెం అన్నట్టుగా వ్యవహరించడం సరైనది కాదు అని అన్నారు. విద్యాలయాలే దేవాలయాలుగా బావించే తరుణంలో అలాంటి విశ్వవిద్యాలయాల భూములు, బావితరాలకు అందించే సంపదను ఇలా అమ్మేస్తూ పోతే రేపటి తరానికి ఏమి సందేశం ఇస్తున్నారు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు ఆ 400 ఎకరాలలో వన్య ప్రాణులు జీవిస్తున్నాయి అని ఒకసారి




ఆలోచించండి అని ప్రతిపక్షాలు, విద్యార్థులు కోరితేఈ అహంకారపు ముఖ్యమంత్రి గుంట నక్కలు ఉన్నాయంటూ వెకిలి నవ్వులు, వెకిలి మాటలు మాట్లాడటం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మొదలు ప్రజామోద యోగ్యమైన పనులు ఇప్పటి వరకు ఒక్కటి చేయలేదు ఇన్ని రోజులు హైడ్రా పేరుతో పేదల గూడును కూలగొట్టాడు ఇప్పుడు వన్యప్రాణుల నీడను చిదిమేస్తున్న ఈ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మా భూములు గుంజుకోవద్దు అని యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే కర్కశంగా, నిరంకుశంగా ఆడపిల్లలు అని కూడా చూడకుండా పోలీసులు ఇష్టారీతిన వ్యవహరించారు అసెంబ్లీ లో రేవంత్ రెడ్డి ఆడవారి జోలికి ఇస్తే ఎవరిని వదిలిపెట్టం అని ప్రగల్భాలు పలికిన సీఎం ఇప్పుడు అదే ఆడపిల్లలను తన పోలీస్ బలగంతో ఎలా పడితే అలా గుంజి వేయడంపై ఎలా చూడాలి అని సీఎంపై ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల దెబ్బకు సీమాంధ్ర పాలకులను తరిమికొట్టమో మరోసారి ఈ ముఖ్యమంత్రికి రుచి చూపిస్తాం అని హెచ్చరించారు కాళోజీ గారి మాటల్లో చెప్పాలంటే ప్రాంతేతరుడు మోసం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతాం..ప్రాంతం వాడే మోసం చేస్తే ప్రాంతంలోనే పాతి పెడతాం అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు తుంగ బాలు, నాయకులు హరి బాబు, సాయి నేత, సతీష్ రెడ్డి, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు బిసిల మహా ధర్నాను విజయవంతం చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### మంత్రి, టిపిసిసి అధ్యక్షులతో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్, బీసీల రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలని మరియు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరగబోయే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శ్రీహరి తదితర బిసి ప్రజాప్రతినిధులు పాల్గొనడానికి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి ఢిల్లీ బయలుదేరారు.

ఈ సందర్భంగా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "ఢిల్లీలో జరిగే ఈ బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



రాష్ట్రంలో బిసిలకు 42% రిజర్వేషన్లు నిర్ణయించిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుండి అన్ని బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అభ్యర్థించారు." ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# హెచ్‌సియు భూముల అమ్మకానికి వ్యతిరేకంగా బీజేపీ మరియు విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన

**మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సి యూ ) భూముల అమ్మకానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడంపై పెద్ద ప్రజాప్రతిఘటన ఏర్పడింది. గతంలో తెరాస ప్రభుత్వం కూడా ప్రభుత్వ భూములను అమ్మడంలో భాగస్వామ్యమయ్యింది, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే దిశలో అడుగులు వేయాలని చూస్తుందని విస్తృతంగా ఆరోపణలు వస్తున్నాయి. హెచ్ సి యూ భూములు ఎకలాజికల్ సెన్సిటివ్ జోన్‌గా పరిగణించబడటంతో, వాటి అమ్మకాలు విద్యా రంగం, వాతావరణ పరిరక్షణపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చని ప్రకటనలు ఉన్నాయి. ఈ విషయం పై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి, తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీ లతో కలిసి, కేవీఆర్ వినతి పత్రం సమర్పించారు. ఇది మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నుండి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయడంతో, విద్యార్థి సంఘాలు మరియు పార్టీ కార్యకర్తలు వీరిని తప్పుగా అరెస్టు చేయడం ఖండించారు. ఇది మరింత తీవ్ర స్థాయికి చేరుకొని ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు పెరిగిపోతున్నాయి.



బీజేపీ నాయకులు మరియు విద్యార్థి సంఘాలు, హెచ్ సి యూ భూముల ఉమ్మడిని కాపాడుకోవాలని, వాటిని రియల్ ఎస్టేట్ కంపెనీలకు అమ్మకుండా వాటి భద్రతను ఖాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదం మరింత వ్యాప్తి చెందుతుండడంతో, ప్రభుత్వం ఈ విషయంలో కచ్చితంగా ప్రకటించాలని ముమ్మరంగా కోరబడుతోంది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలవడమే సంకల్పం

**సన్న బియ్యం పథకం ప్రారంభం - భువనగిరి జిల్లాలో అధికారికంగా అమలు - రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01(వార్తా వేదిక సూర్య)**

సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచిపోవాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో ఫంక్షన్ హాల్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా గతంలో పరిస్థితి ఇప్పుడు పరిస్థిది ఆలోచించి దొడ్డు బియ్యం తినలేక పేద ప్రజల ఇబ్బందులను గమనించి జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందించి పేదలు కడుపు నిండా అన్నం తినే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఎంత ఖర్చు అయినా పేద ప్రజలకు కావలసింది అన్నం, బట్టలు, ఇండ్లు కావున వారి కడుపు నింపడమే ప్రభుత్వం ఒక లక్ష్యమని, ఇండ్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదలకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయం అని అందుకోసం మన జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల







తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. 210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వపురం పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని, ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కూడా కట్టిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని అన్నారు.

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని, పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని, పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు అంటే మహిళా, మహిళ అనేది ఇంటికి ఒక బాధ్యత, ఇంట్లో ప్రతి బాధ్యతలను అన్ని మహిళలకే తెలుసు కాబట్టి 76 వేల 188 మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందించడం జరుగుతున్నది, దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, ప్రభుత్వం పేద వారి కోసం ఆలోచించి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి 500 రూపాయలు బోనస్ ఇచ్చి అనేక రైతాంగాన్ని నుంచి కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క లభిధరులకు ఈ సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేయదని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.

అనంతరం ఆలేరు నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్ ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, డిసిఎస్ఓ వనజాత, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి బాధలను తీరుస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

- డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి
- కష్టాలను తెలుసుకొని ఆకలి బాధని తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సన్న బియ్యం పథకాన్ని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇచ్చిన మాటలను కట్టుబడి ఉన్న ప్రభుత్వం

**నారాయణపురం ఏప్రిల్ 01(వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌకదారుల దుకాణం ల లో రాష్ట్ర వ్యాప్తంగా మొదలు పెట్టిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాలమేరకు డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని మంచి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకపోవడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎనలేని



కృషి ప్రతిపక్షాలు ఎన్ని మాట్లాడిన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇచ్చిన పథకాలను హామీలను అమలు చేసే కార్యక్రమంలో రేవంత్ రెడ్డి అహర్నిశలు పనిచేస్తున్నారు 9 సంవత్సరాల బి.ఆర్. ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజలను పట్టించుకోకపోవడం ద్వారానే నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడినటువంటి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి మునుగోడు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజల కష్టాలను కన్నీళ్లను తోచడానికే సిద్ధమై ప్రతి పేద వాళ్లకు మేలు జరిగే విధంగా శ్రీకారం చుట్టుముట్టిందని తెలిపారు.

కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో. ఎం ఆర్ ఓ ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు అధికార పార్టీ నాయకులు అధ్యక్షుడు శ్రీను నాయక్, మాజీ జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, జంగా రెడ్డి, ఉప్పల లింగాస్వామి, ప్రేమ్ చందర్ రెడ్డి, రమణ రెడ్డి, జక్కలి ఐలయ్య యాదవ్ నోముల రమణారెడ్డి రేవనపల్లి గోపాల్. రేషన్ షాఫ్ డీలర్లు మహేశ్వరం స్వామి మహేశ్వరం హేమలత చిలుకూరి శ్రీనివాస్ దువ్వ విజయలక్ష్మి గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, ఏప్రిల్ 01 (వార్త వేదిక సూర్య):**

పేదలకు సన్న బియ్యాన్ని అందించి కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మంగళవారం నాడు మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలోని రేషన్ షాప్ నుంచి ప్రభుత్వం అందించే సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సన్న బియ్యాన్ని అందిస్తామని ఇచ్చిన మాట అమలు చేసిందన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా సన్నబియాన్ని అందిస్తున్నామని..దీనిని జీర్ణించుకోలేక కొంతమంది వెటకారంగా మాట్లాడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా పరిపాలించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని చెప్పారని..అప్పుడు పేదలకు రేషన్ కార్డులు గాని,



సన్న బియ్యాన్ని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలపై కొన్ని పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని వాటిని ప్రజలు పట్టించుకోవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఐ. డి.సి.మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గుజ్జుం లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్ , మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణ చారి,, అంతటి నర్సయ్య, మాజీ సర్పంచులు మర్రిపల్లి యాదయ్య ,పేలపూడి మధు, మండల కాంగ్రెస్ నాయకులు పల్లపు సమ్మయ్య, సుంకిశాల అనిల్ , భగవంత్ తదితరులు పాల్గొన్నారు.




# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి: రాజు

**మోత్కూరు: ఏప్రిల్ 01( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి ఎస్.బి.ఐ, పాత బస్టాండ్, శ్రీకాంత్ చౌరస్తా, కొత్త బస్టాండ్, పెద్దమ్మ దేవాలయం బిక్కేరు బ్రిడ్జి మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బయ్యని రాజు కోరారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవతో పట్టణంలో ఇటీవల సి.సి .రోడ్డుతో పాటు బి.టి రోడ్డు వేశారని.. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు లేక తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# బి.ఆర్.ఎస్.వి. నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

**మోత్కూరు, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకీ చెందిన 400 ఎకరాల భూములను జరుగుతున్న విధ్వంసానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో వారికి మద్దతుగా వెళ్తున్నరన్న




అనుమానంతో మండల టి.ఆర్.ఎస్.వి. నాయకులను మోత్కూరు పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బి.ఆర్.ఎస్వి మండల నాయకులు గనగాని రాజేష్, జంగ శివ, పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్, దాసరి నవీన్ కుమార్లు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు**

**రామన్నపేట:ఏప్రిల్ 01(వార్తా వేదిక సూర్య):**

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిములన్నీ పూర్తి చేసి కార్మికుల సమస్య పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కె.జె భవన్‌లో నిర్వహించిన




పట్టణ భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిలకులకు సంక్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్యాలయాల్లో అందుచే క్లయిములు పెండింగ్ ఉండటంతో రోజుల తరబడి తిరగాల్సి వస్తుందన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో కార్మికులకు కేటాయించిన నిధులను పరిపూర్ణంగా కార్మికులకే ఖర్చు చేయాలని పక్కదారి పట్టించొద్దని, నూతన లేబర్ కార్డులు, రెన్యూవల్స్ ఆన్లైన్ సమస్య పరిష్కరించాలని అన్నారు.అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఇసుకను ఉచితంగా అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాలా రమేష్, గొరిగే ఆది మల్లేష్, బక్కీరు చెన్నయ్య, నూకల సైదులు, అంకమరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 01/04/2025, మంగళవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 20,89,590/-**

**శ్రీ స్వామి వారికి 1700 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 85,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,73,308/- |
| కైంకర్యములు | - | 2,400/- |
| సుప్రభాతం. | - | 15,000/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,22,700/- |
| వ్రతాలు | - | 76,800/- |
| వాహన పూజలు | - | 9,700/- |
| VIP దర్శనం | - | 1,80,000/- |
| ప్రచారశాఖ | - | 10,800/- |
| పాతగుట్ట | - | 28,080/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,78,500/- |
| యాదఋషి నిలయం | - | 77,170/- |
| సువర్ణ పుష్పార్చన | - | 76,032/- |
| శివాలయం | - | 12,200/- |
| శాశ్వత పూజలు. | - | Nill |
| పుష్కరిణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 8,20,320/- |
| లాకర్స్ | - | 300/- |
| అన్నదానం | - | 64,444//- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 56,286/- |
| ఇతరములు | - | Nill |







## రవీంద్రభారతిలో మోత్కూరు బ్రహ్మ ఆచార్యకు సన్మానం



**మోత్కూరు,ఏప్రిల్ 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన ప్రముఖ కవి బ్రహ్మ ఆచార్య ఈ నెల 31న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన విశ్వాస నామ ఉగాది సమ్మేళనంలో పాల్గొని కవిత వినిపించడం తో తనను జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర్ శర్మ సన్మానించినట్లు బ్రహ్మ ఆచార్య మోత్కూరు లో విలేకరులకు తెలిపారు.

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**మోటకొండూరు/ వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో చాడ గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవలి మరణించారు .వారి కుటుంబాన్ని పీ ఏ సి ఎ ఎస్



అత్మకూరు సొసైటీ ఆధ్వర్యంలో పరామర్శించారు .వారికి పీ ఏ సి ఎస్ ఎస్ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఆత్మకూర్ (యం) చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్ , సీ ఈ ఓ ,యాస కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు 250 గజాల ఉచిత స్థలం ఇచ్చిన దాతలకు అభినందిస్తున్న పాటిమాట్ల గ్రామస్థులు

**మోత్కూరు : ఏప్రిల్ 01 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పాటిమట్ల గ్రామంలో రామాలయం , శివాలయం, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి స్థానికులైన ఉన్న మురారిశెట్టి రాములు,మురారిశెట్టి కిరణ్ కుమార్‌లు 250 గజాల ఖాళీ స్థలాన్ని



కేటాయించడం పట్ల ఆ దేవస్థాన కమిటీ ,గ్రామస్థులు స్థల ధాతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో గిరగాని శ్రీను, రాచకొండ బాలరాజు, గుండా రాములు, మహేశ్వరం వెంకటేశ్వర్లు, రచ్చ లక్ష్మారెడ్డి, కురిమేటి యాదయ్య, రచ్చ విటల్ రెడ్డి, దొండ యాదయ్య, బండనర్సిరెడ్డి, అన్నవరం నారాయణ, చల్ల యాదయ్య, మురారి శెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏళ్ళు తరబడి పొంచి ఉన్న ప్రమాద సమస్య పరిష్కారం

**- సొంత నిధులు వెచినంచిన ఎమ్మెల్యే వేముల**

**- ధన్యవాదాలు తెలిపిన నూతి సైదులు ముదిరాజ్**

**చిట్యాల, ఏప్రిల్ 01(వార్త వేదిక):** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనీగూడెం లో ఏళ్ళు తరబడి పొంచి ఉన్న ప్రమాదం, వర్ష కాలం వచ్చిందంటే చాలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని జీవనం సాగించే పరిస్థితి వస్తుంటది. ఇళ్ల పై నుండి 11కెవి కరెంట్ లైన్ వెళ్లడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయాందోళనలతో ప్రజలు ఉండేవారు.

ఈ విషయమై గ్రామానికి చెందిన నూతి సైదులు అనే సామాజిక కార్యకర్త





ద్వారా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం తన సొంత నిధుల కేటాయించి పరిష్కారం చేయించడానికి ముందుకు రావడంతో మంగళవారం నాడు పనులు ప్రారంభించారు. సమస్య ఉన్నదని తెలిపిన వెంటనే స్పందించి, పరిష్కరించడానికి సహకరించిన ఎమ్మెల్యే కి నూతి సైదులు మరియు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# కనిపెంచిన తల్లిదండ్రులను దైవంతో చూసుకోవాలి

- డబ్బు ధనము ఎంత ఉన్నా కన్న తల్లిదండ్రుల ప్రేమమీదికి ఏది రాదు.
- లక్ష్మీ నర్సమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యానాల రాంరెడ్డి ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త
- వృద్యాపంలో ఉన్నవారికి చేయూతనిద్దాం..
- వారి ఆకలి బాధను కన్నీళ్లను తూర్చుదాం
- రేపటి భవిష్యత్తు కోసం బాటలు వేద్దాం
- మానవత విలువలను కాపాడుకుందాం
- సమాజానికి సేవలు అందిద్దాం ప్రముఖ వ్యాపారవేత్త యానాల రాంరెడ్డి




**నారాయణపురం ఏప్రిల్ 01 (వార్తా వేదిక సూర్య)**

తనకోసం తాను ఆలోచించే స్వార్థ బుద్ధితో మనిషి ఎదుగుదలను ఎప్పటికీ ఎదగలేడు కానీ నేటి సమాజానికి ఒక్కరికి ఒకరు సహకరిస్తూ సమయపాలన పాటిస్తూ అభాగ్యులను చేరదీస్తూ ఆదుకోవలసిన బాధ్యత భారతీయ పౌరునిగా మనందరిపై ఉందని యానాల రాంరెడ్డి అన్నారు. జూన్ మొదటి వారంలో అమ్మానాన్నల పేరు మీద వృద్ధుల ఆశయం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాను.రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు యువజన నాయకులు గ్రామ మహిళలు సహకరించినట్లయితే మండల అభివృద్ధి కోసం తమ శక్తి కొలది అభివృద్ధికై పాటుపడతాను నారాయణపురం మండలం రాష్ట్రంలోనే అభివృద్ధి పథంలో ఉంచేందుకు అన్ని రంగాలలో ఉన్నటువంటి మేధావులు విద్యావంతులను సలహాలు సూచనలు తీసుకుని అభివృద్ధి వైపు అడుగులు వేస్తానని తెలిపారు నారాయణపురం మండలంలోని 31 గ్రామపంచాయతీ విద్యార్థులకు జూన్ మొదటి వారంలో వారికి కావలసిన డ్రెస్ పాఠశాల మెటీరియల్స్ తో పాటు ఫీజు లైబ్రరీ ప్రతి స్కూల్లో ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకుంటాను

అనాధ విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా వారికి కావలసినటువంటి సదుపాయాలన్నింటిని సమకూరుస్తూ వాళ్ల విద్యాభివృద్ధి కోసం అనునిత్యం పనిచేస్తాం

ఎంతోమంది మేధావులు కవులు వారి సూచనల మేరకే నారాయణపూర్ మండలంలోని పు ర్లకుంట గ్రామ పరిధిలో తన వ్యవసాయ భూమిలో ఆశ్రమాలను నిర్మిస్తూ వారికి కావలసినటువంటి నిత్యవసర వస్తువులు కానీ బట్టలు కానీ అన్ని విధానాల్లో ఆదుకునే బాధ్యత తీసుకుంటాను నేటి సమాజంలో తల్లిదండ్రులను వికలాంగులను వృద్ధులను అమ్మానాన్న లేని పిల్లలను ఒంటరిగా ఉన్న మహిళలను చేరదీయకపోవడం ద్వారానే మన రాష్ట్రంలో మరణాల సంఖ్య అత్యాచారాల సంఖ్య బాల కార్మికుల సంఖ్య ఎక్కువ అవుతున్నది కావున వీటిని అన్నిటిని పరిజ్ఞానంలో తీసుకొని ఈ కార్యక్రమానికి శ్రీకారం చేస్తున్నాం విలేకరుల మిత్రులు మీడియా మిత్రులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నాను

ప్రభుత్వాలే పనిచేయాలి మన సమస్యలు తీరాలే అనే ఆలోచనతో ఎంతోమంది ఇప్పటికి ఎదురుచూస్తున్నప్పటికీ తన కాళ్లపై తాను నిలబడేటువంటి శక్తి సామర్థ్యాలు గల అవకాశాలు కల్పిస్తూ ముందుకు తీసుకెళ్తాం మునుగోడు నియోజకవర్గం లోని భవిష్యత్తులో అన్ని గ్రామాల ప్రజలకు చేయూతనిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**మోత్కూరు, ఏప్రిల్ 01 (వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకీ సంబంధించిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టడాన్ని నిరసిస్తూ సి.పి.ఎం రాష్ట్ర కమిటీ మంగళవారం నాడు ఆ యూనివర్సిటీ ముందు ఆందోళన చేస్తామని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో తాము అక్కడి వెళ్తామని ఉద్దేశంతో మోత్కూరు పోలీసులు తమను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మండల కమిటీ సభ్యులు ధడిపల్లి ప్రభాకర్ లు.అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉంటుందని.. పోలీసులు నిర్బంధాలు, అరెస్టుల చేసి ప్రజా పాలనలో ఇది పూర్తి విరుద్ధం అన్నారు. విద్యాభివృద్ధి కృషి చేసిన బాధ్యత గల ప్రభుత్వం విశ్వవిద్యాలయం భూమిని విక్రయించే ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పాలనలో శాంతియుతంగా ఉద్యమాలు చేసుకోవచ్చని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నేడు తుంగలో తొక్కిందని ఆరోపించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయాన్ని ముట్టడిస్తామని తమను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న తమను అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అది ఇంక ఉవ్వెత్తి వెలుగుతుందని అన్నారు.




# హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి వేలాన్ని ఆపి, కాపాడాలి



**మేకల బాలు యాదవ్**
**ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.**

**ఆలేరు/వార్త వేధిక సూర్య:** వాతావరణ మార్పులు మానవులు మరియు ప్రభుత్వాల తప్పిదంతోనే మాకు పాలన అవసరమే కానీ ప్రకృతిని విద్వంసం చేస్తు ప్రజల మనుగడకు మూలమైన అడవులను కాపాడే బాధ్యతా ప్రజలతో పాటు ప్రభుత్వాలకు కచ్చితంగా ఉంటుంది. ఇప్పటికే భూగోళం వేడిక్కి మానవ సంక్షోభం, వ్యవసాయం కుదేలై ఆహారోత్పత్తి తగ్గుతున్న దిశగా పోతుంది.

ఈ మధ్యనే క్లైమేట్ సెంట్రల్,వరల్డ్ వెదర్ అట్రీభ్యూషణ్ సంస్థ నివేధికలో వెల్లడించింది. కర్భన ఉద్గారాలు, మానవ తప్పిదాలను నియంత్రించకపోతే ఇంకా రాబోయే రోజుల్లో తీవ్ర ముప్పు పొంచి ఉందని మనకు నివేదికలు తెలియ చేస్తూనే ఉన్నాయి.అడవులు మనకు ఆక్సిజన్, నీళ్ళు,ఆహారం, ఇంధనం ఆశ్రయాన్ని, జీవనో పాధిని, మందులను, విలువైన వనరులు ఎన్నో మన అడవుల్లో ఉంటాయి.

అదేకాకుండా వాతావరణ జీవ వైవిధ్యం పర్యావరణ వ్యవస్థల సేవలను కూడా అధిస్తుంది. అడవులు, ప్రకృతి మనకు ఆహారాన్ని నీటిని ఇతర సహజ వనరులను మరియు కార్బండ్ డియాక్సైడ్ గ్రహించి, ఆక్సిజన్ విడుదల చేస్తాయి ఇది మానవులకు, ఇతర జీవులకు ఛాల అవసరం అడవులు వాతావరణాన్ని నియంత్రించి, వర్ష పాతాన్ని పెంచుతాయి, నీటి కాలుష్యాన్ని నివారి స్తాయి, వరదలను అరికడుతుంది.

శబ్ధ కాలుష్యాన్ని తగ్గిస్తుంది ఎడారులు కాకుండా అడవులు కాపాడతాయి,అంతే కాకుండా పర్యాటక రంగం ద్వారా కూడా జీవనో పాధిని అందిస్తుంది. కలప,రబ్బరు, ఇతర పరిశ్రమలకు కూడా ఛాల ఉపయోగం పడుతుంది.ఈ అడవులే కదా మట్టిని పట్టుకొని సారవంతమైన భూమినీ మనకు ఇస్తుంది. మన భూ భాగంలో అడవులు 30 శాతం మాత్రమే ఆక్రమించి ఉన్నాయి దాని పైనే మన సమాజం & ఆర్థిక వ్యవస్థ మానవాళికి ఉపయోగకరంగా ఉంటుంది.దురదృష్టవశాత్తు మన తెలంగాణాలో ప్రభుత్వాల జోక్యంతో అడవుల నరికివేత నిర్మూలన ప్రమాధకర స్థాయికి చేరింది,ఇప్పటికే 3.8 మిలియన్ హెక్టార్ల ప్రాథమిక పరిపక్వ అడవులు పోయాయి. అడవులు స్వచ్ఛమైన గాలిని, గ్లోబల్ వార్మింగ్ తగ్గించి భూమునీ చల్లగా ఉంచుతుంది. వాతావరణ మార్పులో వేడిని నియంత్రిస్తుంది. ముఖ్యంగా వాతావరణాన్ని కాపాడాలంటే వాతావరణ మార్పులను నియంత్రించే అడవులు కాపాడాలి. ఇప్పటికే 2025 ఫిబ్రవరి లో కొట్టిన ఎండలు ఇన్ని ఏండ్ల చరిత్రలో యెప్పుడు కొట్టలేదని మనకు నివేదికలు చెపుతూనే ఉన్నారు, మళ్ళీ ప్రజలను,అడవులను కాపాడే ప్రభుత్వాలే ఇలా అభివృది, డబ్బులు పేరుతో, ప్రకృతి నాశనం చేస్తే ఎలా ప్రభుత్వాలు, నాయకులు మీరు ఆలోచించాలి.

# విధ్వంసం, నిర్బంధంవైపు నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01(వార్త వేదిక):**

భారతీయ జనతా యువ మోర్చా నాయకులను హెచ్ సి యూ భూమి రక్షించడానికి వెళ్తారని భువనగిరి పట్టణ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ ముందస్తుగా బీజేవైఎం జిల్లా అధ్యక్ష పట్నం కపిల్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, కటకమోజు ఉషా కిరణ్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి పచ్చని ప్రకృతిని నాశనం చేస్తూ కుతంత్రాలతో సాగుతున్న కాంగ్రెస్ పాలన అని అన్నారు. హెచ్సియూలో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్ని అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే భూములను తెగ అమ్మడమా, ప్రజా పాలన అంటే ప్రకృతిని సర్వ నాశనం చేయడమా, ప్రజా పాలన అంటే విద్యార్థులను యువకులను అక్రమ కేసులతో అరెస్టు చేయడమా, అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన రోజులను గుర్తు చేస్తూ నియంతృత్వ పాలనను తెలంగాణలో అమలు చేస్తున్న కాంగ్రెస్



ప్రభుత్వానికి నూకలు దగ్గరపడ్డాయి ఆయన అన్నారు. విధ్వంసం, నిర్బంధం వైపు నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిష్టిబొమ్మలను ఖననం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## శ్రీ సీతారాముల కల్యాణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మోత్కూరు, ఏప్రిల్ 01 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి.- కొండాపురం గ్రామాల పరిధిలో ఉన్నా స్వయంభూ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం (రాముని బండ) వద్ద ఏప్రిల్ 6 జరిగే కళ్యాణోత్సవం వాల్ పోస్టర్లను తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షుడు బీసు బాషా మాట్లాడుతూ 6 న దేవస్థానం జరిగే కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే సామేల్ ను ఆహ్వానించమని ఆయన తప్పకుండా వస్తానని చెప్పారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమీషన్ సభ్యులు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, దేవస్థాన కమిటీ కోశాధికారి నీల యాకయ్య, ఆలయ కమిటీ సభ్యులు ధబ్బేటి శ్రీనివాస్, బీసు ( డాక్టర్ ) మల్లేష్ మొల్కల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు ప్రజాస్వామికం

**రామన్నపేట, ఏప్రిల్ 01(వార్త వేదిక సూర్య):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై దాడిని చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను వేలం వేసి కార్పొరేట్ కంపెనీలకు బుట్ట చెప్పాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన సరైంది కాదని ప్రజాస్వామ్యతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులను ప్రయోగించి దాడి చేసి అరెస్టు చేసి కేసులు పెట్టడం ప్రజాస్వామికమని అన్నారు. 400 ఎకరాల్లో అడవిని ధ్వంసం చేసి పర్యావరణాన్ని విధ్వంసం చేసే ప్రక్రియ మానుకోవాలని రాష్ట్ర



వ్యాప్తంగా నిరసన తెలుపుతున్న సిపిఎం కార్యకర్తలను ఏంటని ప్రశ్నించారు. వెంటనే భూముల వేలాన్ని ఆపకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు.

వనం ఉపేందర్ కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంత, బోయిని ఆనంద్ కల్లూరి నగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు, నాయకులు నీల ఐలయ్య,గంటెపాక శివ కుమార్,డివైఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,మేడి గణేష్,మునికుంట్ల లెనిన్,అంబటి మల్లారెడ్డి,ఎర్ర రవీందర్,శానగొండ వెంకటేశ్వర్లు, పాల్వంచ జగతయ్య, సత్యం, జనపాల లక్ష్మణ్,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1(వార్తా వేదిక సూర్య):** సిపిఎం నల్గొండ జిల్లా నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బేషరతుగా విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున బండ శ్రీశైలం చిన్నపాక లక్ష్మినారాయణలు డిమాండ్ చేశారు.
హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ విద్యార్థులు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతుగా నిలవడం, ప్రజా సమస్యలపై పోరాడటం రాష్ట్ర ప్రభుత్వం సహించలేక, అక్రమ అరెస్టులు జరిపిస్తున్నారని వారు విమర్శించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ఈ అక్రమ అరెస్టులు ప్రజా ఉద్యమాలను అణచలేవని స్పష్టం చేశారు. యూనివార్సిటీ 400ఎకరాలు భూమిని అమ్మడం సిగ్గుచేటు అని అన్నారు. తక్షణమే జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలని, లేనిపక్షంలో సిపిఎం తీవ్ర ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.
ఈ అరెస్ట్ అయిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మండల,పట్టణ నాయకులు కొండా వెంకన్న బొల్లు రవీందర్, వూట్కూరి మధుసూదన్ రెడ్డి సలివొజు సైదాచారి కన్నెకంటి సత్యనారాయణచారి, కండె యాదగిరి బండ మహేష్ లు తదితరులు వున్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సహాయం

**చిట్యాల రూరల్,ఏప్రిల్ 1(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుమ్మి చరణ్ రెడ్డి కుటుంబానికి 83600 విఘ్నేశ్వర లారీ డ్రైవర్స్ అసోషియేషన్ నుంచి అతని కుటుంబ సభ్యులు కు 83600/విరాళం అందజేశారు. కార్యక్రమంలో విగ్నేశ్వర లారీ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షుడు ఎంపల్ల



మోహన్ రెడ్డి. అయితగోని స్వామి అంతటి నరేష్. పాలెం శంకరయ్య. అంజయ్య. లింగయ్య. శేఖర్. రవి. ఎంపల్ల వెంకట్ రెడ్డి. సామ లింగ రెడ్డి.. పంతంగి లింగ స్వామిగౌడ్ బొంగు వెంకటేశం గౌడ్. బాతరాజు ధనుంజయ. తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన బాధితుని కుటుంబానికి
## లారీ ఓనర్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

**చిట్యాల రూరల్,ఏప్రిల్ 1(వార్త వేదిక సూర్య):**
చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కూరాకుల ధనంజయకు కుటుంబానికి ఏపూరు లారీ ఓనర్స్ అసోషియేషన్ నుంచి అతని కుటుంబ




సభ్యులు కు 75,000 విరాళం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎంపల్ల మోహన్ రెడ్డి. ఉప అధ్యక్షులు పాలెం శంకరయ్య. అంజయ్య అయితగోని స్వామి. అంతటి నరేష్ ఎంపల్ల వెంకట్ రెడ్డి. బొంగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా...

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1(వార్తా వేదిక సూర్య)**
సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని ప్రశ్నిస్తే డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేస్తున్నారు. అధికారం బలంతో ప్రభుత్వ ఆస్తిని అమ్మలేరని, సెంట్రల్ యూని వర్సిటీ భూములను రక్షించుకుంటామని ,డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు.



మంగళవారం చిట్యాల మండలం లో డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ నాయకులను ముందస్తు అక్రమ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ, జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. హెచ్ సి యు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని ప్రశ్నిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ అరెస్టు చేస్తున్నారు. హైదరాబాద్ కు ప్రాణ వాయువు అందిస్తున్న హెచ్ సి యు భూముల వేలం ఆపాలన్నారు. పర్యావరణం దెబ్బ తీస్తూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలను మేధావులు అందరు ఖండించాలి అన్నారు. క్యాంపస్ లోకి పోలీసులు వెళ్లి విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి,అక్రమ అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అరెస్ట్ అయినా వారిలో వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ నాయకులు గోలి సాయి కిరణ్, కూరాకుల బాలు, అంతటి ఆది ప్రకాష్, మెరుగుమల్ల శ్రీశాంత్, ఆరూరి పవన్ తదితరులు ఉన్నారు.

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న
# విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత దారుణం

- రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం
- బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**దేవరకొండ ఏప్రిల్ 1(వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ధర్నాకు వెళు న్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని ఆయన గుర్తు చేశారు తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవాలు చేస్తున్నారు.దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది అని ఆయన అన్నారు.విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం దారుణం అని ఆయన అన్నారు.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి అని అడిగారు.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్




యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని అన్నారు.పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది అని అన్నారు.ఒక ఎన్విరాన్మంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారు
–ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేశారా అని ఆయన ప్రశ్నించారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది అని గుర్తు చేశారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది అని ఆయన అన్నారు.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు.వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదు? అని అన్నారు.అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, ఎస్.కె జమిర్ బాబా,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ కార్మిక సంఘం
# నల్లగొండ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయండి.

**పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు**

**దేవరకొండ, ఏప్రిల్ 1(వార్త వేదిక సూర్య):**
భవనిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) నల్లగొండ జిల్లా జిల్లా ఏడవ మహాసభ జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం కొండమల్లేపల్లి లోనీ ఏఐటీయుసీ కార్యాలయంలో జరిగిన పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ
నిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు.
ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి. బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలి .సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి



ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరలదృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది. 50 సంవత్సరాలు దాటిన భవనిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలీ ఈ రంగం లో పనిచేస్తున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన ముడి సరుకుల ధరల వల్ల పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కొత్త కార్డు లు ఇవ్వాలి, క్లెయిమ్ ల డబ్బులు మంజూరు చేయాలి. ఆన్లైన్ పొరపాటు వల్ల చాలా తప్పులు దొర్లుతున్నాయని ఆధార్ అప్డేట్ల కోసం రెన్యువల్స్ కోసం రోజుల తరబడి కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టు తిరిగిన పనులు కావడం లేదు. కావున భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరగబోయే పోరాటాల గురించీ ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది. తేది 12/04/2025 శనివారం నల్లగొండ ( SVR ఫంక్షన్ హాల్ మిర్యాలగూడ రోడ్ )లో జిల్లా 7వ మహాసభ జరుగుతుంది. కావున జిల్లాలోని భవన మరియు ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పి ఇంద్రయ్య అమరవాది నగేష్ పాల్వాయి యాదగిరి బొడ్డుపల్లి బిక్షం,భూతరాజు సైదులు ఎస్కే జావేద్ కొండమీద సైదులు పొట్ట ప్రకాష్ చిలక రాజ్ శ్రీను కొంగల వెంకటయ్య బొడ్డుపల్లి శ్రీను టైల్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడమే ఎజెండా

**బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ**

**దేవరకొండ ఏప్రిల్ 1(వార్త వేదిక సూర్య):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేత దారుణం అని బిఆర్ఎస్వీ చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ అన్నారు మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ధర్నాకు వెళు న్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని ఆయన గుర్తు చేశారు.తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవాలు చేస్తున్నారు.దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది.
యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది అని ఆయన అన్నారు.హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది అని ఆయన అన్నారు.విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం దారుణం అని ఆయన



అన్నారు.వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి అని అడిగారు.పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే అని అన్నారు.పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది అని అన్నారు.ఒక ఎన్విరాన్మంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారు
–ఈ 400 ఎకరాలను అమ్మే ముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేశారా అని ఆయన ప్రశ్నించారు.2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది అని గుర్తు చేశారు.కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది అని ఆయన అన్నారు.ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు.వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదు అని అన్నారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్వీ మిడిదొడ్డి నరసింహ , కానుగుల సురేష్ తదితరులు ఉన్నారు

## వ్యవసాయ కార్మికునికి 25 కిలోల సన్న బియ్యం ఇవ్వాలి

**వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య**

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 1(వార్తా వేదిక సూర్య):**
ప్రతి వ్యవసాయ కార్మికునికి 25 కిలోల సన్న బియ్యం ఇవ్వాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండలోని దొడ్డి కొమరయ్య భవన్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది, నెల అంతా ఆరు కిలోలు సరిపోవని వ్యక్తికి 25 కిలోల చొప్పున ఇస్తే మనిషి జీవించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.




జిల్లావ్యాప్తంగా ఉపాధి కార్మికులకు రెండు నెలల పెండింగ్ బిల్లులు ఉన్నాయని, చట్టంలో పనిచేసిన కూలీలకు 15 రోజులకు ఒకసారి వేతనాలు ఇవ్వాలని ఉన్న కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా చేసిన పనులకు డబ్బులు ఇవ్వలేని స్థితి ఏర్పడిందని, పెండింగ్ బిల్లులు పెద్ద ఎత్తున ఉండడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడకుండా రాష్ట్ర బడ్జెట్లో 15% ఉపాధికి నిధులు కేటాయించాలని, ఎండలు తీవ్రతరమైన నేపథ్యంలో రెండు పూటలు పనిచేయాలనె విధానానికి స్వస్తిపలికి ఒక్కపూట పని పెట్టాలని,పనిచేసే చోట కనీసం సౌకర్యాలైన నీరు, నీడ, మెడికల్ కిట్లు లాంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా కింద 12,500 ప్రతి కుటుంబానికి ఇస్తానని చెప్పి నేటికీ సంవత్సరం , నాలుగు నెలలు గడిచిన ఇవ్వలేదని వెంటనే ఆత్మీయ భరోసా తోపాటు 50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులందరికీ వెంటనే పెన్షన్లు ఇచ్చి వ్యవసాయ కార్మికులు ఆదుకోవాలని అన్నారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దండంపల్లి సరోజ కత్తుల లింగస్వామి. ఉడుగుండ్ల రాములు .ఆర్ రవి నాయక్.చింతపల్లి లూర్దు మారయ్య.సుకన్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది

**బిజెపి మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్**

చౌటుప్పల్, ఏప్రిల్1 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది. ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చేనందున

చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేలపట్ల, మరియు రెడ్డి బావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు. ఈ దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్ కు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది . ఈ కార్యక్రమాలు ఈరోజు డి నాగారం ఆరెగూడెం కాట్రేవు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరం కొండ అశోక్ గారు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ గారు ఉడుగు యాదయ్య కంది లక్ష్మారెడ్డి మునగల తిరుపతిరెడ్డి మునగాల చినుకని మల్లేష్ యాదవ్ మహిపాల్ రెడ్డి శాగా చంద్రశేఖర్ రెడ్డి మునగాల రాజశేఖర్ రెడ్డి కట్ట కృష్ణ దిండు భాస్కర్ నూనె మాధవి సహదేవ్ రేవల్లి స్వప్న సత్యనారాయణ మునగాల జనార్దన్ రెడ్డి నిమ్మల సత్యనారాయణ మహేష్ బద్దం కృష్ణ అనంతుల ఐలయ్య గంగనబోయిన ఐలయ్య వికార సుధాకర్ రెడ్డి బొంగు వెంకటేశం గౌడ్ మలిగ వెంకటేశం పి శ్రీనివాస్ చారి సిలువేరు రమేష్ పాక రఘు పందుల భరత్ పందుల వెంకటేశం దెందేఅడవయ్య సుంకంటి ఆదిరెడ్డి గోధుమ గడ్డ నరేందర్ రెడ్డి బచ్చా ఐలయ్య కడగంచి శ్రీశైలం మల్లయ్య మహేష్ అంజయ్య శ్రీనివాసులు బొడుపలి మల్లేష్ గట్టు పవన్ పిన్నింటి చంద్రశేఖరెడ్డి జూపల్లి మల్లేష్ పులిగిల్ల లక్ష్మణ్ బాబు చారి దితరులు పాల్గొన్నారు..

## సీపీఎం నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించండి...

- హెచ్‌సియు సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దు.
- నేడు జిల్లా వ్యాప్త నిరసనలు
- ఎండి. జహంగీర్ భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి.



యాదాద్రి భువనగిరి, ఏప్రిల్1 (వార్తా వేదిక సూర్య): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వెయ్యొద్దని యూనివర్సిటీ విద్యార్థులు ,విద్యార్థి సంఘం నాయకులు చేస్తున్న పోరాటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం యూనివర్సిటీ ముందు నిర్వహించే ధర్నాకి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎవరు వెళ్లకుండా భువనగిరి టౌన్ పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసి అమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీని వ్యతిరేకిస్తూ నిన్న రాత్రి ఆందోళనలకు దిగిన యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై లాఠీ చార్జ్ చేసి అమ్మాయిలను సైతం స్టేషన్లో నిర్బంధించారని, సభ్య సమాజం తలదించుకునేలా కాంగ్రెస్ ప్రజా పాలన ఉన్నదని విమర్శించారు. ప్రజల మీద, ప్రజా సమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే HCUలో ఉన్న భూములను అమ్ముకునే విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఏకగ్రీవంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి తాపీ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్టఏప్రిల్ 1 (వార్త వేదిక సూర్య): యాదగిరిగుట్ట పట్టణంలో నేడు తాపీ కార్మిక సంఘం వారి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా కార్మిక సంఘం పెద్దలు కార్మికుల ఏకాభిప్రాయంతో సంఘం నూతన కమిటీని 18మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
అధ్యక్షులుగా పబ్బాల శ్రీరాములు వంశరాజ్, ఉపాధ్యక్షులుగా దొమ్మాట కుమ్మరి సంజీవ, ప్రధాన కార్యదర్శి పబ్బాల రాజు వంశారాజ్ కోశాధికారి పబ్బాల ఉప్పలయ్య వంశరాజ్, సహాయ కార్యదర్శి పబ్బాల రమేష్ వంశరాజ్, లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కమిటీని మాజీ అధ్యక్షులు ముఖ్యర్ల కొమురయ్య యాదవ్, నాగపురి శ్రీను, కంబాల జహంగీర్, ముఖ్యర్ల సత్యనారాయణ యాదవ్ పర్యవేక్షణలో జరిగింది ఈ ఎన్నికలో 150మంది తాపీ కార్మిక సంఘ సభ్యులు



పాల్గొని ఈ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఈ తాపీ కార్మిక సంఘం బాధ్యతను మాపై నమ్మకంతో పెట్టినందుకు అందరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే ఈ కార్మిక సంఘంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకునేందుకు పూర్తి బాధ్యత వహిస్తాము దినసరి కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడిపే ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు అలాగే బిల్డింగ్ కాంట్రాక్టు విషయంలో ఎవరైనా ఇంటి యజమానులు గుత్తేదారులకు నష్టం కలిగించే విధంగా చేస్తే గుత్తేదారులకు సంగ సభ్యులకు వెన్నంటూ ఉండి వారికి తగిన న్యాయం చేస్తాము అలాగే ఈ కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన ఘత కమిటీ వారికి పెద్దమనుషులకు పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు ఈ కార్యక్రమంలో 150మంది సంగ సభ్యులు పాల్గొనడం గమనార్హం.





## సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

**- డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**



చౌటుప్పల్, ఏప్రిల్1 (వార్తా వేదిక సూర్య): పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రలో నిలిచిపోయే పథకమని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం 7వ వార్డులోని 40వ రేషన్ షాపులో మంగళవారం సన్న బియ్యం పథకం ను ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్థానిక సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డిలతో కలిసి డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, సన్న బియ్యం పేదలందరికీ ఉపయోగపడ తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పథకం ను ప్రారంభించినట్లుగా డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ, మాజీ సర్పంచులు పబ్బు రాజు గౌడ్, పాశం సంజయ్ బాబు, కొలను శ్రీనివాస్ రెడ్డి, గుర్రం కొండయ్య, సుర్వి నరసింహ, కాంగ్రెస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బొడిగె అరుణ బాలకృష్ణ, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన యుద్ధవీరుడి పోరాట చరిత్ర

### ఏప్రిల్ 02, సర్వాయి పాపన్న గౌడ్
### 315వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ...

నేటి కాలంలో బహుజన వీరుడు అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు తెలియని వారుండరు. తాను మొఘలులను ఒంటి చేతి పోరాటంతో మట్టి కల్పించి ఎన్నో కోటలను జయించి స్వాధీన పరుచుకున్న యుద్ధ వీరుడు పాపన్న గౌడ్.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ (పూర్వపు వరంగల్ జిల్లా) ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు దర్మన్న గౌడ్, సర్వమ్మ ల ఒక్క సంతానమే పాపన్న గౌడ్. తండ్రి నాసగోని ధర్మన్నగౌడ్, చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర పిలిచేవారని చరిత్రలు చెబుతుంటాయి. తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో అతని తల్లి సర్వమ్మ నే అతని పెంచి పెద్ద చేసింది. కొందరు అతన్ని పాపన్న గౌడ్ అని మరికొందరు పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మ తల్లికి పరమభక్తుడు. అతను శివున్ని కూడా ఆరాధించేవాడు. తండ్రి మరణానంతరం తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి, బహుజన నాయకుడు అని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను పిలుచుకుంటారు.

#### చరిత్ర శాసనాలు

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర శాసనాల ప్రకారం ధూళిమిట్ట శాసనం లో ఆగష్టు 18, 1650 నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించినట్లు, గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి ధూళీ మిట్ట వీరగల్లు శాసనంలో బండిపోత గౌడ షాపూర్ ఖిలా పులి గౌడ యేబది రొడ్డి షబ్బారాయుడ, పొదరు పాపన్న గౌడ్ అని లిఖించబడి ఉన్నట్లు చరిత్ర శాసనాలు చెబుతున్నాయి.

పాపన్న బాల్య వయస్సులో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనిస్తూ ఉండేవాడని, తల్లి సర్వమ్మకు ఒక్క కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్థులై (శివభక్తులు) (గౌడు కులం వారు అందరు కూడ) నిత్యం పూజలు సంప్రదాయాలను తరాలుగా వస్తున్న సంప్రదాయా జీవితాన్ని యుక్త వయసు వచ్చే నాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు. ఇతర కులాల వారితో తిరిగేవాడు. వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహేబ్ పాపన్న ప్రధాన అనుచరులు. తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు, పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుప్రక్కల జరుగుచున్న విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు.

#### హైదారాబాదు తురుష్క ఆగడాలు

పదహారవ శతాబ్దంలో బహమనీ సుల్తానేట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది. గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణలోకి వచ్చింది. వారు పాలించటానికి చాలా తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు. ముస్లిం సైనికులు భూమి పన్నుల (రకాలు, శిస్తూ) వసూలు విధానంతో ప్రజలను చాలా హింసాత్మకంగా ఇబ్బందులకు గురిచేస్తూ, పీడించి, రకరకాల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు. కులాల, మతలా పేర్లతో కూడా శిస్తులు వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటిచెట్లకు పన్ను వేసారు. ముస్లిం సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో తురుష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళనగా నవ్వుకుంటు వెళ్ళేవారు. రెండు, మూడు సార్లు అలాగే జరిగింది.

#### మొదటి తిరుగుబాటు

తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని, కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా, పాపన్న పెద్దగా పట్టించుకునే వాడు కాదు. తురుష్క సైనికులు నా వద్ద కల్లు తాగుచున్నారు. రాజు గారి సైనికులు అంటే చాల గౌరవనీయులు అయినా సైనికులు రాజు గారికి శిస్తుల లెక్కలు అప్పగించాలి కదా, కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కద పొనీలే అనుకునేవాడు. ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్ధం అవుచుండగా, కల్లు మండువాకు వస్తున పాపన్న స్నేహితుడు ఒకరు "ధనరాసులు ఉన్నా కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా" అని సరసంగా అన్నాడు.

అందుకు తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసి ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న, తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించు గీత కత్తి, మారు కత్తిలో ఒకదానితో, ప్రాణ స్నేహితుణ్ణి తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు. దాంతో మిగాతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి



రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు. ఇక అక్కడ మిగిలింది పాపన్న ప్రాణ స్నేహితులు, సైనికుల గుర్రాలు, వసూలు చేసిన రాజుగారి ధనరాసులు మాత్రమే. పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బులు వారికే ఉపయోగపడాలి అంటు పాపన్న స్నేహితులతో గుర్రాలతో, డబ్బులతో ఇంటికి చేరాడు. అప్పటి నుంచి తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు.

అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో, పాపన్న అతని స్నేహితులతో కలసి తిరుగుబాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు. యుద్ధ విద్యలు నేర్చుకున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగింది. గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్ధ విద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3,000 మందిని సొంతంగా సైనికులుగా సమక్చూకున్నాడు. వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా వారిని స్థానిక జమీందార్లు (వంశపారంపర్య అధిపతులు -భూస్వాములు), ఫౌజ్‌దార్లును తరిమికొట్టారు.

#### భువనగిరి కోటపై తిరుగుబాటు

తెలంగాణాలో మ్నొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 – 12,000 విస్తృతం చేశారు.

పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ మొఘలుల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘలుల పాలన అంతానికి పోరాడారు. 1687 – 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండ లను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.

ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 – 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్న నే అని చరిత్రలు చెబుతుంటాయి. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది.

మొఘల్ చక్రవర్తి అయిన షాజహాన్ కుతుబ్ షాహి సుల్తాన్ నుండి ఖచ్చితమైన ఆదేశాలు ప్రారంభించాడు. అతని కుమారుడు ఔరంగజేబును గోల్కొండలో ప్రాతినిధ్యం వహించడానికి పంపాడు. ఔరంగజేబు చివరికి 1687 లో ఈ ప్రాంతంపై పూర్తి నియంత్రణ సాధించాడు. పాపన్న గెరిల్ల సైన్యంతో మొగల్ సైన్యం పై దాడి చేస్తున్నాడని ఔరంగజేబుకు తెలిసింది. అతడు రుస్తుం దిల్ ఖాన్ కు బాధ్యతలు అప్పగించాడు. రుస్తుం దిల్ ఖాన్ యుద్ధానికి ఖాసింఖాన్ ను పంపించాడు. షాపూర్ వద్ద ఇరు సైన్యాలు తలపడ్డాయి. నెలల పాటు యుద్ధం జరిగింది. చివరికి రుస్తుం దిల్ ఖాన్ రంగం లోకి దిగాడు. సుమారు 3 నెలల పాటు యుద్ధం జరిగింది. పాపన్న తన ప్రాణ స్నేహితున్ని కోల్పోయాడు. దాంతో ఆయన యుద్ధాన్ని విరమించుకొని, అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మొగల్ సైన్యాలు అతని కోసం వెతకడం ప్రారంభించాయి. అయితే పాపన్న తన సొంత ఊరు జనగామకు వెళ్లి అక్కడ గౌడ కులం వారు ఎక్కువగా ఉండే చోట జీవితం గడిపాడు. 1707లో ఔరంగజేబు మరణించిన తరువాత గోల్కొండలో సింహాసనన్ని అధిష్టించారు. కొత్తగా రాజు అయిన తర్వాత దక్కన్ పాలకుడు కంబక్ష్ ఖాన్ బలహీన పాలనను చూసిన పాపన్న 1708 ఏప్రిల్ 1 లో వరంగల్ కోటపై దాడి చేసాడు. అయితే ఈ దాడిలో పాపన్న పట్టుబడ్డాడు. శత్రువు చేతిలో చావడం ఇష్టం లేని పాపన్న తన బాకుతోనే గుండెల్లో పొడుచుకొని చనిపోయాడు. 1710 లో పాపన్న తలని గోల్కొండ కోట ముఖద్వారానికి వేళ్ళాడ దీసారు.

యుద్ధ వీరుడి చరిత్రను గుర్తించాలని బహుజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో ఒప్పుకున్న ప్రభుత్వం ఈ వీరుడు చరిత్రను గుర్తించి 2022 నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వ అధికారిక లాంచనలతో నిర్వహించాలని నిర్ణయం తీసుకుని, ఉత్త ర్వులు జారీ చేయడం జరిగింది.




బత్తుల గణేష్
జర్నలిస్టు, యాదాద్రి భువనగిరి జిల్లా

## - నువ్వేం మనిషివో

సభలో వేల మంది మధ్య ప్రసంగాలు చేసే నీవు
మనస్ఫూర్తిగా నాలుగు మాటలు నీ మనసుతో మాట్లాడలేవు
నువ్వేం మనిషివో..!

ఎంతోమందిని వక్రమార్గంలో వంచన చేసి డబ్బు సంపాదించిన నువ్వు
నైతిక విలువలు కోల్పోయి ఎదురుపడ్డా
మనిషి కళ్ళలోకి సూటిగా చూడక
దిక్కులు చూస్తూ మాట్లాడే నువ్వేం మనిషివో..!

బందాలు బంధుత్వాలు దూరం చేసుకొని



డబ్బుల మూటలు బ్యాంక్ లాకర్లలో దాచి పెట్టి
నీ పాడుపడ్డ బంగ్లాలో ఒంటరితనాన్ని
అలవాటు చేసుకుని బాధపడుతున్న నువ్వేం మనిషివో..!

డబ్బు అనే రంగుకట్టల మాయలో పడి
రంగుల జీవితాన్నె మరిచిపోయిన
నువ్వేం మనిషివో..!

అవసాన దశలో ఉన్న సమయంలో కూడా పిల్లికి బిచ్చం వేయకుండా
రోగాలను కౌగిలించుకొని బ్రతుకుతున్న నువ్వేం మనిషివో..!
సాటి మనిషిని గౌరవించడం నేర్చుకో.



**- శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ**

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
02, ఏప్రిల్ 2025
8
సినీ వార్తలు



# తెలుగువారు నటించిన పరిపూర్ణమైన ‘సారంగపాణి జాతకం’

## - దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ

ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ‘సారంగపాణి జాతకం’ సినిమా ఏప్రిల్ 18న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, “శివలెంక కృష్ణప్రసాద్ కాంబినేషన్లో ఇది నాకు మూడో సినిమా.

ఆయన నన్ను నమ్ముతారు. ఆ నమ్మకం ఇద్దరిమధ్య కొనసాగుతోంది. ‘సారంగపాణి జాతకం’ సకుటుంబ సపరివార సమేతంగా మాత్రమే కాకుండా పరకుటుంబ సమేతంగా కూడా చూడదగ్గ చక్కని హాస్యభరిత సినిమా. ప్రియదర్శితో కలసి పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. ఆయన మంచి కథలను ఎంపిక చేసుకుని సినిమాలు చేస్తున్నారు. తాజాగా ఆయన సినిమా ‘కోర్ట్’ చక్కని విజయం సాధించింది. మాకు ఎప్పటి నుంచో పరిచయం వుంది. ఈ సినిమాతో మా ఇద్దరి కాంబినేషన్ కుదిరింది. ప్రియదర్శి తప్ప ఈ సినిమా ఆయనకు టైలర్‌మేడ్‌లా వుంటుంది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ చాలా బాగా చక్కగా నటించింది. ఈ సినిమాలో నాన్ తెలుగు యాక్టర్లు ఎవరూ లేరు. అందరూ తెలుగువారు నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా ఇది. అందరూ ఎవరి డబ్బింగ్ వాళ్ళే చెప్పుకున్నారు. అశోక్‌కుమార్, శ్రీనివాస్ అవసరాల, రీల్స్ చేసే సమీరా భరద్వాజ్, ప్రదీప్.. ఇలాంటి ప్రతిభావంతులైన నటులు నటించారు. సమ్మర్లో విడుదల చేయడం అనేది కృష్ణప్రసాద్ గారు తీసుకున్న సరైన నిర్ణయం. అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆరోగ్యకరమైన హాస్యభరిత సినిమా ఇది. ఈ సినిమా చూసేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల కళ్ళకు, చెవులకు చేతులు అడ్డు పెట్టాల్సిన అవసరం లేదు” అన్నారు.

# చిరంజీవి 157లో గ్యాంగ్ వీళ్లే..

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా157 పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చిరంజీవిని ఫుల్ లెంత్ హ్యూమర్ రోల్‌లో ప్రజెంట్ చేయనుంది. అనిల్ రవిపూడి పక్కా ఎంటర్‌టైనర్స్ తెరకెక్కించడంలో ప్రత్యేకమైన పట్టు కలిగిన దర్శకుడు మాత్రమే కాకుండా, సినిమాలను ప్రమోట్ చేయడంలోనూ డిఫరెంట్, క్రియేటివ్ ప్రమోషన్స్ తో అలరిస్తుంటారు. ఇటీవల “సంక్రాంతికి వస్తున్నాం” చిత్రాన్ని విభిన్నమైన రీతిలో ప్రమోట్ చేసి విజయం సాధించిన అనిల్ రావిపూడి, అదే స్థాయిలో చమెగా157కి కూడా ఇన్నోవేటివ్ ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా, చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలతో ఒక వినూత్నమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మెగా అభిమానులకు నోస్టాల్జిక్ అనుభూతిని కలిగించడంతో పాటు, చమెగా157 మూవీ టీంని ఫన్ ఫుల్ గా పరిచయం చేసింది. వీడియో ప్రారంభంలో, దర్శకత్వ విభాగం చిరంజీవి వినోదాత్మక టైమింగ్ చూసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. రచయితలు అజ్జు మహాకాళి, తిరుమల నాగ, ఉపేంద్ర తమ రైటింగ్ తో “డైమాండ్స్”లా పనిచేస్తామని సరదాగా చెప్పారు. రచయిత



నారాయణ అయితే అనిల్ రవిపూడి తీసుకునే ప్రతి నిర్ణయాన్ని హిట్లర్ లా ప్రశ్నిస్తానని సరదాగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రచయిత ఎస్. కృష్ణ ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయం అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ తనను తాను “మేస్త్రీ”గా పేర్కొంటూ ఎంట్రీ ఇచ్చారు. ఎడిటర్ తమ్మిరాజు అవసరం లేని సీన్స్ మాత్రమే కట్ చేస్తానని సరదాగా చెప్పారు. డి.ఓ.పీ సమీర్ రెడ్డి “జెట్ స్పీడ్”లో షూట్ చేస్తానని అన్నారు.



# సాయి కుమార్‌కు సత్కారం

డైలాగ్ కింగ్ సాయి కుమార్ ఇండస్ట్రీలోకి వచ్చి యాభై ఏళ్లు గడిచిన సంగతి తెలిసిందే. నటుడిగా కెరీర్ ప్రారంభించి యాభై ఏళ్లు గడిచినా వరుసగా సక్సెస్ ఫుల్ ప్రాజెక్టులతో సాయి కుమార్ దూసుకుపోతున్నారు. కమిటీ కుర్రోళ్లు, సరిపోదా శనివారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం, కోర్ట్ అంటూ ఇలా ఎన్నెన్నో బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించి మెప్పిస్తున్నారు. అలాంటి సాయి కుమార్‌ను పూణెలోని ప్రముఖ ఆంధ్ర సంఘం ఘనంగా సత్కరించింది.

1941లో పూణెలో పెట్టిన ఈ ఆంధ్ర సంఘం ప్రాముఖ్యత అందరికీ తెలిసిందే. అంతటి ప్రముఖ సంస్థ సాయి కుమార్ గారిని ఉగాది సందర్భంగా సత్కరించింది.

50 ఏళ్లుగా కళామతల్లికి సేవలు అందిస్తున్న సాయి కుమార్ గారిని, ఆయన సతీమణి సురేఖ గారిని సత్కరించారు. అంతే కాకుండా సాయి కుమార్ గారిని ‘ అభినయ వాచస్పతి’ అనే అవార్డుతో సన్మానించారు. ఆంధ్ర సంఘం లాంటి సంస్థ తనను ఇలా సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేనని సాయి కుమార్ అన్నారు. సాయి కుమార్ ప్రస్తుతం కన్నడ, తెలుగు, తమిళ భాషల్లో ప్రాజెక్టులు చేస్తూ బిజీగా ఉన్నారు.


# మరోసారి స్వింగ్‌జర అంటున్న మిల్కీబ్యూటీ


మిల్కీ బ్యూటీ తమన్నా సినీ కెరీర్ ప్రారంభించి రెండు దశాబ్దాలు అవుతోంది. కెరీర్ ఆరంభంలో తమన్నా ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ హ్యాపీడేస్ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. హీరోయిన్‌గా టాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. సీనియర్ స్టార్ హీరోల సినిమాల్లోనూ నటించిన అరుదైన ఘనత ఈ అమ్మడికి దక్కింది. అత్యధికంగా స్టార్ హీరోల సినిమాల్లో నటించిన రికార్డ్ తమన్నా పేరున ఉంటుంది అనడంలో సందేహం లేదు. మిల్కీ బ్యూటీ తమన్నా ప్రస్తుతం కెరీర్ పరంగా కాస్త స్లో అయింది. హీరోయిన్‌గా ఆఫర్లు తగ్గినప్పటికీ ఆమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో బిజీ బిజీగానే ఉంటుంది. ముఖ్యంగా ఈమె ప్రత్యేక పాత్రలతో, ఐటెం సాంగ్స్‌తో అలరిస్తోంది. వైరల్ తమన్నా కెరీర్ ఆరంభం నుంచి కూడా గ్లామర్ పాత్రలకు ఓకే చెబుతూ వచ్చింది. ఆమె కెరీర్ పరంగా ఫుల్ జోష్‌లో ఉన్న సమయంలోనూ ఐటెం సాంగ్స్ చేయడం ద్వారా మాస్ ఆడియన్స్‌ను అలరించేందుకు ప్రయత్నించింది.



# ‘చైనా పీస్’గా నిహాల్ కోధాటి

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా ‘చైనా పీస్’. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. మేకర్స్ వాలి పాత్రలో నిహాల్ కోధాటి ని పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. నిహాల్ ని ఇంటెన్స్ లుక్ లో ప్రజెంట్ చేసి ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ ఆసక్తిని పెంచింది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ సురేష్ రగుతు అందిస్తుండగా సంగీతం కార్తీక్ రోడ్రిగ్జ్ సమకూరుస్తున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు.





# ఆకట్టుకుంటున్న ఓరి పిల్లడా సాంగ్

తెలుగు సినీ, మ్యూజిక్ లవర్స్ టేస్ట్ మారుతుంది. క్లాస్ మ్యూజిక్, ఇప్పుడు బోర్ కొడుతోంది. పాప్ సాంగ్స్ కన్నా, ఫోక్ సాంగ్స్ మీద మనసుపారేసుకుంటున్నారు జనాలు. పార్టీ సాంగ్స్ కన్నా మసాలా బీట్స్ కే ఎక్కువ ఎట్రాక్ట్ అవుతున్నారు ఆడియన్స్. అందుకే ఈ మద్య కంపోజర్స్ అందరూ ఫోక్ మీద కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఇప్పుడు మన మ్యూజిషియన్స్ మాస్ మసాలా బీట్స్ మీద బాగా కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఆడియన్స్ లో కాస్త జోష్ నింపేందుకు ఫోక్ మీద ఫోకస్ చేస్తున్నారు. స్టార్ హీరోలు కూడా తమ సినిమాల్లో ఫోక్ సాంగ్స్ ఉండేలా చూసుకుంటున్నారు. తాజాగా వెంకీ రొంపెల్లి నాయకుడిగా శిల్పా యాదవ్ నాయికగా ఓరి పిల్లడా అంటూ సాగుతున్న ఒక సాంగ్ రిలీజ్ చేశారు. జేహెచ్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నోమిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సాంగ్‌ని గాయత్రి ఆలపించారు. అర్మాన్ మెరుగు లిరిక్స్ అందించడంతో పాటు సంగీతం అందించిన ఈ సాంగ్ కి కమ్లీ పటేల్ కెమెరా హ్యాండిల్ చేయగా నమృత్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు.

# డిఫరెంట్ జానర్స్‌లో సాగే ఇంటెన్స్ లవ్ స్టోరీ 28°C - సాయి అభిషేక్

ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీ మూవీ 28°Cతో ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇస్తున్నారు యువ నిర్మాత సాయి అభిషేక్. ఆయన వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నవీన్ చంద్ర, షాలినీ వడ్నికట్టి హీరో హీరోయిన్లుగా ఈ సినిమాను నిర్మించారు. “పొలిమేర” ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ తన మొదటి సినిమాగా 28°Cరూపొందించారు. ఈ సినిమా ఈ నెల 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో 28°C మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాత సాయి అభిషేక్.



నేను, డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్ క్లోజ్ ఫ్రెండ్స్. మూవీస్ మీద మా ఇద్దరికీ ప్యాషన్ ఉండేది. అనిల్ క్షణం సినిమాకు డైరెక్షన్ డిపార్ట్ మెంట్ లో జాయిన్ అయ్యాడు. నేను కూడా డైరెక్షన్ వైపు ప్రయత్నాలు చేశాను. కొద్ది రోజుల తర్వాత మనమే కలిసి మూవీ చేద్దామని నేను, అనిల్ నిర్ణయించుకున్నాం. 28°C అనే టెంపరేచర్ పాయింట్ తో అనిల్ విశ్వనాథ్ చెప్పిన కథ ఇంప్రెస్ చేసింది. ప్రేక్షకులకు కూడా ఇది కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకంతో మూవీ స్టార్ట్ చేశాం.

మొదట ఈ మూవీకి వేరే హీరోలను అనుకున్నా, నవీన్ చంద్రకే బాగుంటుందనే నిర్ణయించాం. ఈ మూవీకి ఫస్ట్ అనుకున్న హీరోయిన్ అంజలి. కొంత ట్రెండీగా కొత్త ఫేస్ ఉంటే బాగుంటుందని షాలినీని తీసుకున్నాం. వైజాగ్ లో షూటింగ్ స్టార్ట్ చేశాం. అక్కడి నుంచి గోవా, ఆ తర్వాత జార్జియా వెళ్లాం. ప్రొడక్షన్ విషయంలో రాజీ పడకుండా హై క్వాలిటీతో మూవీ చేశాం. సినిమా కంటెంట్ మీద మా టీమ్ అందరికీ మంచి నమ్మకం ఉండేది.

2019లోనే 28°Cమూవీ రెడీ అయ్యింది. 2020 మేలో రిలీజ్ చేయాలని అనుకున్నాం. కరోనా పాండమిక్ వల్ల థియేటర్స్ లో రిలీజ్ చేయడం కుదరలేదు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా ఈ ప్లాట్ ఫామ్స్ కు ఇంత డిమాండ్ ఏర్పడుతుందని అప్పుడు ఊహించలేదు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం సినిమా కదా థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలనే కోరిక ఉండేది. నా కో ప్రొడ్యూసర్స్, అనిల్, టీమ్ అందరితో డిస్కస్ చేశాక వాళ్ల సపోర్ట్ తో థియేటర్స్ లోనే రిలీజ్ చేయాలని పట్టుదలగా వేచి చూశాం. కొద్దిరోజుల్లో అంతా మామూలుగా అవుతుందని అనుకుంటే, అది కొన్ని నెలల పాటు సాగింది. అలా మా మూవీ రిలీజ్ ఆలస్యమైంది. వంశీ నందిపాటి గారి ఇనిషేటివ్ తో ఈ నెల 4న మా 28°C సినిమాను థియేట్రికల్‌గా రిలీజ్ చేయబోతున్నాం.

# లవ్ యువర్ ఫాదర్ ఫస్ట్ టికెట్ కొన్న కిషన్ రెడ్డి

తాజాగా విడుదలైన LYF - Love Your Father మూవీ ట్రైలర్ ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్ సినిమాపై ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచింది. చూస్తుంటే తండ్రి-కొడుకుల అనుబంధాన్ని భావోద్వేగపూరితంగా చిత్రీకరించినట్లు కనిపిస్తుంది. SP చరణ్, శ్రీ హర్ష, కషిక కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని పవన్ కేతరాజు దర్శకత్వంలో మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా, అన్నపరెడ్డి స్టూడియోస్ నిర్మించాయి. ఏప్రిల్ 4న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తోనే దృష్టిని ఆకర్షించింది. ప్రేక్షకుల నుంచి భారీ స్పందన రాబట్టిన LYF ట్రైలర్ రాజకీయ నాయకులని కూడా ఎంతగానో ఆకట్టుకుంటుంది. తాజాగా LYF సినిమా ట్రైలర్ ని ఫేమస్ పొలిటికల్ లీడర్, BJP నేత అయిన శ్రీ కిషన్ రెడ్డి గారు చూడటం జరిగింది. ఈ ట్రైలర్ ని చూసి



ఆయన చాలా ఆశ్చర్యపోయారు. మూవీ టీం మొత్తాన్ని అభినందించారు. ట్రైలర్ చాలా బాగుందని ముఖ్యంగా అందులోని కాశీ విజువల్స్ తనని ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ట్రైలర్ వీక్షించిన కిషన్ రెడ్డి గారు కచ్చితంగా ఈ సినిమా చరిత్రలో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుందని కొనియా డారు. LYF ట్రైలర్‌కి ఎంతగానో ఆకర్షితులైన కిషన్ రెడ్డి ఈ సినిమా ఫస్ట్ టికెట్‌ని కొన్నారు. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరు కుంటూ మూవీ టీం అందరికీ తన బెస్ట్ విశేష్ తెలిపారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**